రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం



అవగాహన కల్పిస్తున్న రామచంద్రపురం సిఐ

రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రామ చంద్ర పురం రాజగోపాల్ సెంటర్లో సిఐ ఎం. వెంకటనారాయణ, ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు పోలీసు సిబ్బందితో కలిసి ప్రయాణికులకు, బాటసారులకు హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ ప్రాణ రక్షణ కల్పిస్తుందని వివరించారు. అదేవిధంగా కె.గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద ఎస్ఐ జానీ బాషా ఆధ్వర్యంలో హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు.

ఉపాధి లేక నిరుద్యోగుల కష్టాలు

- హామీ అమలుపై సర్కారు నిర్లక్ష్యం
- ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించని వైనం


ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గతంలో మా పాలనలో లక్షలాది టీచర్ పోస్టులు భర్తీ చేసాం. జగన్ ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. జాబు కావాలంటే బాబు రావాలి. మేము అధికారంలోకి వస్తే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. నిరాశలో ఉన్న నిరుద్యోగులకు మంచి రోజులు రప్పిస్తాం అంటూ గతేడాది జనవరి 10న తునిలో జరిగిన 'రా కదిలి రా' సభలో టిడిపి అధినేత, ప్రస్తుత సిఎం చంద్రబాబు హామీలు గుప్పించారు. ఇక్కడే కాదు ఎన్నికల అన్ని సభల్లోనూ ఆయన వరాల జల్లు కురిపించారు. ఆయనను నమ్మిన నిరుద్యోగులు కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీ ఇచ్చి గద్దెనెక్కించారు. తీరా చూస్తే ఒక్క ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదు. పైగా రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు, ప్రభుత్వ మద్యం షాపుల్లో పని చేస్తున్న వారిని, ఏపి ఫైబర్ నెట్ లిమిటెడ్, ఏపి ఎండిసి కాంట్రాక్టు వర్కర్లు, యానిమేటర్లు, కొన్ని చోట్ల ఆశా వర్కర్లను, స్కూల్ ఆయాలను తొలగించారు. ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కల్పించకపోగా తిరిగి ఉన్న ఉద్యోగాలను పీకేస్తుండటంతో ఇటు బాధితులు, అటు నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో నిరుద్యోగుల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కన్సెల్టింగ్ ప్రభుత్వ నియామకాలు చేపట్టడం లేదు. దీంతో వాటిల్లో నమోదైన వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇలా ఉమ్మడి జిల్లాలో ఏటా 40 వేల మందికి పైగా నిరుద్యోగులు తయారవుతున్నారు. గత 12 ఏళ్లలో దాదాపు 5 లక్షల మంది నిరుద్యోగులు తయారయ్యారనేది ఒక అంచనా. అటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు నామమాత్రంగానే దక్కుతున్నాయి. దీంతో అనేకమంది విధిలేని పరిస్థితుల్లో హైదరాబాద్, చైన్నై, బెంగళూరు, పూణే వంటి సుదూర ప్రాంతాలకు వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఆగమ్య గోచరంగా నిరుద్యోగుల పరిస్థితి

జిల్లాలో అనేకమంది నిరుద్యోగులు ప్రైవేట్ సంస్థల్లో చిన్న, చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అరకొర వేతనాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. పలు ప్రైవేటు సంస్థల్లో రూ.7 వేలు నుంచి రూ.9 వేలకే పని చేయాల్సి వస్తుంది. ఉన్నత చదువులు చదువుకున్న వారు సైతం తక్కువ వేతనాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. చదువుకున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు దక్కకపోవడంతో అనేకమంది అప్పుల పాలవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. కాకినాడ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పరిశ్రమలు రావడం లేదు. కాకినాడ సెజ్‌లో నేటికీ పదివేల ఎకరాల భూములు ఖాళీగానే ఉన్నాయి. 13 ఏళ్ళ గడుస్తున్నప్పటికీ ఒక పరిశ్రమ కూడా రాకపోవడంతో ఉపాధికి ఆమడ దూరంలో [illegible] బతుకుతున్నారు. ఒకటి, రెండు అతి చిన్న పరిశ్రమలు వచ్చినప్పటికీ పదుల సంఖ్యలో మాత్రమే ఉపాధి అవకాశాలు దక్కిన పరిస్థితి ఉంది.



జాబ్ క్యాలెండర్ ఏమైంది.?

ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు జరిగిన పలు సభలు, సమావేశాల్లో చెప్పుకొచ్చారు. భారీగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచిపోయింది. నేటికీ ఒక్క ఉద్యోగాన్ని కూడా ఇవ్వలేక పోయింది. నిరుద్యోగ భృతిపై స్పష్టత ఇవ్వడం లేదు. పైగా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలన్నీ యువతను దృష్టిలో ఉంచుకుని హామీలు గుప్పించాయి. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆశలు రేకెత్తించాయి. తాము అధికారంలోకి వస్తే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు. 7 నెలలు గడిచిపోతున్నా క్యాలెండర్ లేదు. మెగా డిఎస్‌సి అని చెప్పి మినీ డిఎస్‌సిని విడుదల చేసినప్పటికీ వాటి భర్తీ విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తక్షణమే స్పందించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలి. పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లు విడుదల చేయాలి.

-పి.దుర్గాప్రసాద్, డివైఎఫ్ఐ కాకినా జిల్లా కో- కన్వీనర్

అంతర్వేది ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి అధికారులతో అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాల సన్నద్ధత, ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తారన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ రథసప్తమి నుండి కల్యాణోత్సవాలు ప్రారంభమై పది రోజుల పాటు గ్రామోత్సవం, స్వామివారి దర్శనాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. 5వ తేదీ బుధవారం గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం మాడవీధులలో ఊరేగింపు, 6వ తేదీన గురువారం హంస వాహనంపై గ్రామోత్సవం శేష వాహనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. 7వ తేదీన శుక్రవారం ఉదయం గజమాల అలంకరణ, కార్యక్రమం తదుపరి రాత్రి 10:30 గంటల నుంచి తెల్ల వారుజామున మూడు గంటల వరకు స్వామి వారి తిరు కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. 8 వ తేదీన అక్షింతల సేకరణ పంపిణీ కార్యక్ర మాలు, స్వామివారి రథోత్సవం 16 కాళ్ల మండపం వరకు కొన సాగుతుందన్నారు. 9,10, 11 తేదీలలో గ్రామోత్సవాలు స్వామి వారి దర్శన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 12వ తేదీ స్వామివారి చక్రవారి సముద్ర స్నానం ఉదయం 8 గంటల నుంచి సంప్రోక్షణ, స్వామి అర్చన కార్య క్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. 13న తెప్పోత్సవం కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, అడ్మిన్ ఎస్‌పి ప్రసాద్, డిఎస్‌పిలు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులంతా ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం



పంట పొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

రైతులు తప్పనిసరిగా ఈ- క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు పేర్కొన్నారు. మండలం, నగర పంచాయితీ పరిధిలోని ముమ్మిడివరం, ఠానే లంక రైతు సేవ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రైతులకు పలు సూచనలు సలహాలు పాటించాలని కోరారు. వరి పంట సాగు చేస్తున్న రైతులంతా తప్పనిసరిగా ఈ పంట నమోదును సంబంధిత గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బందిచే నమోదు చేయించు కోవాలని సూచించారు. ఈ పంట నమోదు తో పాటు ఈ పంట రైతు ఈకెవైసి కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పంట నమోదు ప్రక్రియ వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం నమోదు కొరకు, పంటల బీమా పథకం కొరకు, వడ్డీ లేని రుణాలు కొరకు, పావలా వడ్డీ రుణాల కొరకు పలు పథకాలలో రైతులు లబ్ధి పొందుటకు ఈ ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు కూడా గూగుల్ ప్లే స్టోర్ నందు నేషనల్ పెస్ట్ సర్వేలెన్సు సిస్టంను ఇన్ స్టాల్ చేసుకోవాలన్నారు. పంట పొలాలకు వెళ్లినప్పుడు కనిపించే చీడపీడలను ఫొటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా వెంటనే రైతుల కు స్మార్ట్ ఫోన్ కు సాంకేతిక సలహాలు సూచనలు సంక్షిప్తం చేయబడతాయ అన్నారు. ఆయన వెంటనే వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ వ్యవసాయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

కిశోర బాలికలు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇవ్వాలని ఐసిడిఎస్ సిడిపిఒ విజయశ్రీ అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కిశోర వికాసంపై వైద్య సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కిశోర ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంబాజీపేట, ముక్కామల పిహెచ్‌సి సిహెచ్‌ఒలు బి.అప్పారావు, రవి కుమార్‌లు మాట్లాడుతూ ఆరోగ్యం పోషణాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విఎస్‌వి.మహాలక్ష్మి, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్స్, మహిళా పోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ లో పాల్గొన్న సిడిపిఒ, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది



ప్రాజెక్టున్ తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

వివేకానంద స్కూల్ విద్యార్థులకు సిఎం అభినందన

ప్రజాశక్తి - రాజోలు:

'1ఎం1బి' జాతీయ యువ మార్పు తయారీ దారుల రాష్ట్రపతి సదస్సుకు ఎంపికైన వివేకానంద స్కూల్ విద్యార్థులకు ఏపి సిఎం చంద్రబాబు శనివారం అభినందనలు తెలిపారు. గత నెల 24 న ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ లో జరిగిన సదస్సుకు ఏపి నుంచి అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో వివేకానంద స్కూల్ 9వ తరగతి విద్యార్థినిలు పెసల భువన సాధిక, నల్లి రోజిలిన్‌ల ప్రాజెక్ట్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము సమక్షంలో ప్రదర్శించారు. అనంతరం శనివారం కుప్పంలోని ద్రవిడియన్ యూనివర్సిటీలో 1ఎం 1బి సంస్థ, ఏపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1ఎం1బిగ్రీన్ స్కిల్స్ అకాడెమీ సెంటర్ ను ప్రారంభించడానికి విచ్చేసిన సిఎంకు ప్రాజెక్ట్ ను విద్యార్థులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న 1ఎం1బి సంస్థను, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న స్కూల్ ప్రిన్సిపల్‌ను సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో 1ఎం1బి ఫౌండేషన్ ఫౌండర్ మానవ్ సుబోధ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ అభిరామ్, టీం ఇన్‌ఛార్జి దీపిక, డిస్ట్రిక్ మేనేజర్ కె.సాగర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌ను శనివారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అవగాహనా ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. **రామచంద్రపురం**: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒడి.అఖిల, మున్సిపల్ ఛైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు, మండల న్యాయ సేవాధికార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: అందరి కృషితో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు సూచించారు. మామిడికుదురులో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమం నిర్వహించారు. అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహనా ర్యాలీ



మాట్లాడుతున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్



మామిడికుదురులో అవగాహనా ర్యాలీ

నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పిఎస్‌ఆర్‌కె. రాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు **రాజోలు:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై సర్పంచ్‌లు, కార్యద ర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ సూచించారు. రాజోలు ఎంపిడిఒ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం రాజోలు ఎంపిపి కె.శ్రీను అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ మాట్లాడుతు గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి డ్రయినుల్లో సిల్ట్, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. చెత్త పేరుకుపోయిన ఖాళీ స్థలాల యజ మానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. చిరువ్యాపారులు ప్లాస్టిక్ డస్ట్‌బిన్నులు ఏర్పాటు చేసుకోవాలని, దానికి గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లు భాద్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, ఎపి నెడ్ క్యాప్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, నీటిసంఘం డిసి పినిశెట్టి బుజ్జి, ఎంపిడిఒ రాంబాబు,వైస్ ఎంపిపి పొలమూరి శ్యాంబాబు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, చాగంటి స్వామి పలువురు పాల్గొన్నారు. **అల్లవరం:** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అమలా పురం నియోజవర్గ ప్రత్యేక అధికారి డి.రాంబాబు, అల్లవరం మండలం ప్రత్యేక అధికారి మూర్తి ఎంపిడిఒ కార్యాలయం పరిపాలనా ధికారి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల పరిధి 18 గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ను ఆయా గ్రామాల సర్పంచులు, కూటమి నేతలు, అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. బడుగువానిలంకలో ప్రత్యేక ర్యాలీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, ఎంపిటిసి సభ్యురాలు పడాల నాగలక్ష్మి అమ్మిరాజు, కూటమి నేతలు పాల్గొన్నారు. **ఆత్రేయపురం**: మండలం లోని ర్యాలి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎంపిడిఒ బికెఎస్‌ఎస్. వెంకట్ రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల, గ్రామ స్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**: ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం అమలులో భాగంగా గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎ.షంషీ కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద అధికారులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎ.షంషీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కె.సురేష్, ఎంఇఒ సత్తి సత్యకృష్ణ, ఉపాధి ఎపిఒ వి.రాజామణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని 19 గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌ను శనివారం ఆయా గ్రామాల సర్పంచులు, కూటమి నాయకులు, అధికారులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో



పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ యర్ర వీరన్న బాబు, ఎంపిహెచ్ఇఒ జె.మల్లి కార్జునుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు. మండలంలోని అనాతవరం పంచాయితీ పరిధిలో సర్పంచ్ మిమ్మితి చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛథ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ సుబ్బరాజు జెండాఊపి ప్రారంభించారు. కార్యక్రమం లో ఎంపిపి కోలా గంగా భవాని, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు మండల ప్రత్యేక అధికారి డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రావు, ఎంపిడిఒ టిఎస్ .వెంకటాచార్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పంచాయతి కమిషనర్ పి.రవి వర్మ, మేనేజర్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి చారించాలని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. అంబాజీపేటలో స్వర్ణాంధ్ర - సచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ



యర్రపోతవరంలో పాల్గొన్న సర్పంచ్ రాంబాబు

నిర్వహించారు. ఎంపిడిఒ జివి.సరోవరరావు, జడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, సిడిపిఒ జయ శ్రీ, సిహెచ్‌ఒలు బి.అప్పారావు, రవికుమార్‌లు తదితరులు పాల్గొన్నారు. **కె.గంగవరం:** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎర్ర పోతవరంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామాల్లోని చెత్త తొలగించారు. గ్రామాల్లో పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని, చెత్తాచెదారం ఇష్టానుసారం వేయకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎన్.జయరాజు, రాయపురెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సెలట్ రాజు, పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని కూళ్ల గ్రామంలో సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన 'స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దిటస్" కార్యక్రమం ప్రారంభించారు.. కార్యదర్శి ఎం సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వెంకటాయ పాలెంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు ద్రాక్షారామ గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, కార్యదర్శి పెట్ట సత్యనారాయణ పాల్గొ న్నారు.కార్యక్రమంలో విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి



రామచంద్రపురంలోఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మంత్రి సుభాష్ నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు(ఎన్‌టిఆర్) ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **రామచంద్రపురం:** తెలుగువారి గుండెచప్పుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి మంత్రి సుభాష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెగా రక్త దాన శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వాసంశెట్టి సత్యం, గరికపాటి సూర్య నారాయణ, కడియాల రాఘవన్, గౌరీ శంకర్, జాస్తి విజయలక్ష్మి, పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** స్థానిక పోలీస్టేషన్ వద్ద, పుల్లేటికుర్రు, కె.పెదపూడిలలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహాల వద్ద మండల టిడిపి శాఖ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పి.గన్నవరం నియోజవర్గ కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ డైరెక్టర్ ఎపి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గణపతి వీర రాఘవులు, ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి , మాచవరం టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** చొప్పెల్లలో మండల టిడిపి అధ్యక్షుడు, మండల డిస్టిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి, ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కూటమి నేతలతో కలసి నివాళులు అర్పించారు. పిహెచ్‌సి మాజీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు జాంపోలు వెంకట్రావు, మాజీ ఉపసర్పంచ్ అనసూరి ఆంజనేయులు, సుఖమల్ల రాముడు తదితరులు పాల్గొన్నారు. 18 గ్రామాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతిని నిర్వహించారు. **కపిలేశ్వరపురం:** అంగర, కపిలేశ్వరపురం, అంగర్ వెదురుమూడి,వల్లూరు,కాలేరు, నేలటూరు, కేదర్లంక తదితర గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అమలాపురం పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాస్, మాజీ ఎఎంసి ఛైర్మన్ పువ్వల చిట్టిబాబు, కొప్పిశెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతి పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శనివారం టిడిపి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి నివాళి

ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, అర్థాని శ్రీనివాసరావు, కుంచనపల్లి నారాయణ, గొల్లపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** పి.గన్నవరంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, మాజీ జడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పేదలకు దుస్తులు, రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రాష్ట్ర నాయకులు డొక్కా నాథ్‌బాబు, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి**: మండలంలోని శానపల్లి లంక గ్రామంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, మాజీ జడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.



గొల్లవిల్లిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నేతల నివాళి

రావులపాలెం: గోపాలపురంలో ఎన్‌టిఆర్ వర్ధంతిలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో అధికారి నాగు,మైగాపుల గురవయ్యనాయుడు, బండారు శ్రీనివాస్, గోపిశెట్టి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** గోపవరంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ ఎజెవి.బుచ్చి మహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో, గొల్లవిల్లి సెంటర్లోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు టిడిపి మండల అధ్యక్షుడు నానాజీ, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెదబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు, నాయకులు చిక్కం పెద్దబ్బులు, అడబాల సత్యనారాయణ, మద్దింశెట్టి సీతారామ స్వామి,ఆకేటి బాబులు తదితరులు పాల్గొన్నారు.

కళ తప్పిన సంక్రాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సంక్రాంతి సంబరాలకు కళ తప్పింది. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను ఈ పండుగలు అద్దం పట్టేవి. భోగి మంటలు, పిండివంటలు, కొత్త బట్టలు, చిన్నారుల కేరింతలు, బంధువుల సందళ్లతో పండుగ సంబరాలు అంబరాన్ని అంటేవి. ప్రస్తుతం ఈ వేడుకలు సంపన్న కుటుంబాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో కొన్ని కుటుంబాలు తప్పనిసరి పరిస్థితుల్లో బంధువులను ఆహ్వానించగా మరి కొన్ని కుటుంబాలు తమ ఇంట్లోనే పండుగ నిర్వహించుకున్న వైనం అగుపించక తప్పలేదు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా పెరిగినాయని, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిందని ఇటీవల పార్లమెంటు సాక్షిగా పాలకులే ఒప్పుకున్న విషయం విదితమే. అయితే ఈ పరిస్థితి అధిగమించేందుకు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పాలకులు కనీస చొరవ చూపలేదు. మరోవైపు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంక్రాంతికి ప్రజా పంపిణీ ద్వారా సంక్రాంతి కానుక ఇస్తారని ఎదురు చూసిన దిగువ, మధ్య తరగతి ప్రజలకు నిరాశే మిగిలింది. బియ్యం మినహా కందిపప్పు, పంచదార సైతం పూర్తి స్థాయి కేటాయింపులు లేకపోవటంతో అరకొరగా పంపిణీ చేసి పాలనా యంత్రాంగం చేతులు దులుపుకుంది. దీంతో సంపన్న కుటుంబాలు మినహా ఇతర కుటుంబాలకు సంక్రాంతి పండుగ పూర్తిగా దూరమైంది.

జూదం పేరుతో జేబులు ఖాళీ

హైకోర్టు ఆదేశాలను, పోలీసుల హెచ్చరికలను సైతం జిల్లాలో జూద నిర్వాహకులు బేఖాతరు చేశారు. ఉమ్మడి జిల్లాలో కోళ్ల కత్తులు దూశాయి. పండుగకు ముందు పోలీసులు అక్కడక్కడా కోడి పందేల బరులపై దాడులు చేసి కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అయితే పండుగ మూడు రోజులూ సుమారు 250కి పైగా బరులు వేసినట్లు అంచనా. కోడి పందేలతో పాటు గుండాట, పేకాట వంటి జూద క్రీడలు సైతం యథేచ్ఛగా జరిగాయి. ఈ నేపథ్యంలో సుమారు రూ.200 కోట్లు చేతులు మారినట్లు స్పష్టమవుతోంది. జిల్లా వాసులే కాక జిల్లాయేతరులు కూడా ఇక్కడి వచ్చి జూదంలో పాల్గొన్నారు. మొత్తంగా ఈ వ్యవహారంలో నిర్వాహకులు, అక్కడక్కడ పదుల సంఖ్యలో కొద్ది మంది వ్యక్తులు మినహా మిగిలిన వారంతా పూర్తిగా



నష్టపోయారు. నగదుతో పాటు విలువైన ఆభరణాలు, భూములను సైతం కోల్పోయిన వారున్నారంటే అతిశయోక్తి కాదు. అయినప్పటికీ పోలీసులు బరులవైపు కనీసం కన్నెత్తి చూడలేదు. దీంతో పాలకుల ఒత్తిళ్లే కారణమనే విమర్శలు విన్పిస్తున్నాయి. పలువురు ఎంఎల్ఎలకు పందెం బరుల నిర్వాహకుల లక్షల రూపాయలు నగదు ముట్టజెప్పటమే ఈ దుస్థితికి కారణమనే ఆరోపణలు వినవచ్చాయి.

ప్రభవించిన కోనసీమ

కోనసీమ ప్రభల ఉత్సవాలు ఈ ఏడాదీ ఘనంగా జరిగాయి. జగ్గన్నతోట, వాకల గరువు, తొండవరం, కొర్లగుంట, చెయ్యేలు తదితర గ్రామాల నుంచి ప్రభలను ఉత్సాహంగా కేరింతలతో తీసుకెళ్లిన దృశ్యాలు యాత్రికులను ఆబ్బురపరిచాయి. ఈ తీర్థాలకు రాష్ట్రం నలు మూలల నుంచి యాత్రికులు తరలి వచ్చారు. ఇక్కడి గ్రామాలతో అనుబంధం ఉన్న ఇతర రాష్ట్రాల వారు సైతం తరలి రావటంతో మరింత రద్దీ నెలకొంది. ప్రభల ఉత్సవాల సందర్భంగాకొబ్బరి తోటలు, రోడ్లు, వరిచేల గట్లు, పంట కాల్వల గట్లు కిక్కిరిసి పోయాయి. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు కల్పించే దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం

అదనపు ఛార్జీలను నిరసిస్తూ విద్యుత్ వినియోగదారులు వినూత్న నిరసన తెలిపారు. సిపిఎం పిలుపుతో విద్యుత్ ఛార్జీల బిల్లులను భోగిమంటల్లో దహనం చేశారు. పట్టణాలతో పాటు పల్లెల్లోనూ ప్రజలు ఈ నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయం విధితమే. అయితే అధికారంలోకి వచ్చిన ఆరుమాసాల్లోనూ రెండు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచటంపై వినియోగదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

గాయపడిన వైద్యుని మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన యానంకి చెందిన వైద్యుడు పోపాడేవ వెంకటేశ్వర నాయక్ (36) శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. ప్రకాశం జిల్లా, నరజాముల తండా, పుల్లలచెరువు, మల్లపాలెంకి చెందిన ఆయన కాకినాడలో నివాసముంటూ యానాం ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలందిస్తున్నారు. విధులు ముగించుకుని కాకినాడ వెళుతుండగా పటవల వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టింది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మరణం

ప్రజాశక్తి - బిక్కవోలు

లారీ ఢీకొని బైకుపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన బలభద్రపురం గుబ్బలమ్మ గుడి వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనపర్తి గ్రామానికి చెందిన గదుల శ్రీను (53) బలభద్రపురంలో రామకృష్ణ ఇంజినీరింగ్ వర్క్ షాప్‌లో పని చేస్తున్నాడు. యజమాని శ్రీనుకి వేరే చోట పని పురమాయించడంతో అక్కడికి వెళ్లి పని పూర్తి చేసుకుని సాయంత్రం వర్క్ షాప్ వద్దకు వస్తుండగా మురళీమోహన్ రైస్ మిల్లుకు చెందిన లారీ వెనకనుంచి బలంగా ఢీకొని శ్రీను మీద నుంచి వెళ్లిపోవడంతో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనుకు భార్య ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీను భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రవిచంద్ర తెలిపారు.

ఉత్కంఠగా జాతీయ చదరంగం పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న 13వ జాతీయస్థాయి స్కూల్ చదరంగం పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. శనివారం పోటీలను ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆర్బిటర్స్ కమిషన్ ఛైర్మన్ ఆర్ రాజేష్ పర్యవేక్షించారు. ఈ పోటీలను తిలకించి ఆర్బిటర్స్‌కి ఆయన ప్రత్యేక సూచనలు చేశారు. పోటీలు జరుగుతున్న తీరు, చదరంగంలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న మెళకువలు, నైపుణ్యం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. చదరంగం ఆటకు సంబంధించిన పలు మెలకువలను ఆయన చదరంగం ఆడే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవి.శర్మ, ప్రెసిడెంట్ ఎసి ఎ.అదుసుమిల్లి, ప్రథమ ఎ గ్రేడ్ ఇంటర్నేషనల్ చెస్ ఆర్బిటర్ ఆఫ్ ఇండియా అయిన రతినం అనంతరామ్, శ్రీ ప్రకాష్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - సామర్లకోట

డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సైపురెడ్డి యువరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఆటల పోటీల్లో విజేతలకు శనివారం బహుమతుల ప్రదానం చేశారు. తెలుగు మహిళలకు ముగ్గుల పోటీలు, బాల బాలికలకు మ్యూజికల్ ఛైర్, స్పూన్ అండ్ లెమన్, స్లో సైక్లింగ్, పరుగు పందెం, కుండ కొట్టు గిన్నె కొట్టు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు సిఐటియు నాయకులు ఎస్‌కె.ఫాతిమా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత కోడిపందెం, గుండాటలు ఆడుతున్న తరుణంలో డివైఎఫ్ఐ సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సైపురెడ్డి యువరాజు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఆధార్ సేవలు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో అందించడానికి మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.స్వప్న తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదు చేయుట, నమోదు పూర్తి అయిన కార్డు రాణించారు, ఐదేళ్లుదాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్, ఇంటి చిరునామా మార్పు, 2010-2015 మధ్య తీసుకున్న కార్డులు అప్డేట్ చేసుకునేందుకు ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మండలంలోని తాటిపర్తిలో ఈ నెల 21, 22 తేదీల్లోనూ, చందుర్తిలో 23, 24, దుర్గాడలో 27, 28, చేబ్రోలులో 29, 30 తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

వల్లభ స్వామికి ఆదాయం రూ.2.94 లక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2.94 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టికెట్ల ద్వారా రూ.2,00,920, అన్నదాన విరాళాల ద్వారా రూ.87,090, కేశఖండన ద్వారా రూ.5,800, తులాభారం ద్వారా రూ.950 మొత్తం రూ.2,94,760 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహార, మధ్యాహ్నం అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు యాత్రికులకు సేవలు అందించారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - యానాం

స్థానిక దొడ్డి గంగమ్మతల్లి అమ్మవారి ఆలయానికి ఐ.పోలవరం మండలం కొమరగిరికి చెందిన జంపన వెంకట సూర్యసుబ్రహ్మణ్యేశ్వర వర్మ, ఉషారాణి దంపతులు రూ.లక్ష 116 లు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు జంపన వెంకట సూర్య సుబ్రహ్మణ్యేశ్వర వర్మ, ఉషారాణి, కుమార్తెలు సాహిత్య, మధురిమలకు కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొనకంద బాబు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌సి రుద్రరాజు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ ఎంఎల్‌సి గిడుగు రుద్రరాజు పుట్టినరోజు వేడుకలను శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అమలాపురం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న వీరాంజనేయ స్వామి గుడి వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటెద్దు బాబి ఆధ్వర్యంలో గిడుగు రుద్రరాజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రుద్ర రాజు పేరు మీద పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ కేక్ కట్ చేసిన అనంతరం అక్కడ విచ్చేసిన పేదలకు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు, జోగి అర్జున్ రావు, పోలిశెట్టి హరిబాబు, దేశనీడి భాస్కరరావు, సాధనాల చిన్న సత్యనారాయణ ,మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరంలో గల పి.గన్నవరం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఎంఎల్‌సి, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు కేకు కట్ చేశారు. ౧ ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన్న శ్రీరామ కృష్ణ, సీనియర్ నాయకులు నీతి పూడి బాల సత్యనారాయణ, ఆదుర్తి నారాయణ మూర్తి , కొండేటి వెంకటేశ్వరరావు,కవిటిక వెంకటేశ్వరరావు,కే పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

డేటా నమోదు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

భూ యాజమాన్యాలు, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ఎవరి భూములు వారికే దక్కే విధంగా రీ సర్వే అప్డేట్, డేటా ఎంట్రీ ప్రక్రియను సమర్ధ వంతంగా నిర్వహించాలని ఆర్‌డిఒ కె. మాధవి సూచించారు. శనివారం అమలాపురం డివిజన్ పరిధిలోని వివిధ మండ లాలకు చెందిన మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమం కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నిర్వహించి ప్రామాణిక సర్వే విధివిధానాలపై అవగాహన పెంపొందించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటిని సానుకూలంగా పరిష్కరించాలన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక సూచనలు అందించినందున వాటిని అను సరించి గ్రామాల్లో రైతులకు సేవలనందించాలన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ గ్రౌండ్ వాల్యుయేషన్, డేటా ఎంట్రీ పై పలువురు మండల స్థాయి అధికారులకు పలు విష యాలపై అవగాహన కల్పించారు . రీ సర్వే అప్డేటెడ్ డేటా ఎంట్రీ, రీ సర్వే శిక్షణను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకుని సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. భూములను రీ సర్వే లో ఏటువంటి అవక తవకలు జరగ కుండా అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. భూముల గుర్తింపు, ఆన్లైన్ నమోదుల్లో తప్పులు లేకుండా రైతుల సహకా రంతో సమగ్రంగా పూర్తి చేయా లన్నారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అధికారులంతా అంకి తభావంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలను సేకరిస్తూ భూముల విస్తీర్ణం, సరిహద్దులలో వ్యత్యా సాల ను పూర్తిగా సరిదిద్దాలన్నారు. రెవెన్యూ సదస్సులు. రీ సర్వేలో వచ్చిన సమస్యలపై పూర్తిగా దష్టి సారించి గ్రామ సభల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని వ్యవసాయ భూముల విస్తీర్ణాన్ని బట్టి సర్వే కోసం మూడు, నాలుగు బందాల్ని ఏర్పాటు చేయాలన్నారు. సర్వే సమయంలో సంబంధిత భూముల యజమానులు అందు బాటులో ఉండేలా ముందస్తు సమాచారం పంపాలన్నారు. వారికి అనుకూల తేదీల్లోనే కొలతలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రయివేటు, వ్యవసాయ భూములకు కొలతలు వేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. రైతుల సమక్షంలో వారి ఆమో దంతోనే రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భూముల విస్తీర్ణం తగ్గిందని సరి హద్దులు మార్చేశారని, హక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయని మాట వినపడకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించా లన్నారు. రైతుల ఆవేదనను పరిగణన లోనికి తీసుకున్న ప్రభుత్వం వారికి అవగాహన కల్పించేలా అధి కారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నా రు. సర్వే అనం తరం సరిహద్దులను నిర్ణ యించాలన్నారు. రెవెన్యూ సమస్యలను అంశాలు, సబ్జెక్టు వారీగా ప్రక్రియ నిర్వ హించాలని ఆదేశించారు కార్య క్రమంలో తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు మండల గ్రామ సర్వేయర్లు తది తరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - యంత్రాంగం

అనారోగ్య సమస్యలతో ఇటీవల పలువురు మృతి చెందారు. శనివారం మృతుల కుటుంబాలను ప్రముఖుల పరామర్శించారు.

ముమ్మిడివరం: మాతృ వియోగంతో బాధపడుతున్న టిడిపి నాయకుడు పాయసం సత్య ప్రసాద్ చిన్ని కుటుంబాన్ని ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం పరామర్శించారు. నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడి గ్రామానికి చెందిన చిన్ని మాతృమూర్తి పాయసం సావిత్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఎంఎల్ఎ పరామర్శించారు. ఈ సందర్భంగా సావిత్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఎల్ఎ వెంట గుత్తుల సాయి, చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, పొద్దోకు నారాయణరావు తదితరులు ఉన్నారు. **రావులపాలెం:** భీమేశ్వర హోటల్ యజమాని వెలుగొట్ల రామకృష్ణ కుటుంబాన్ని నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు శనివారం పరామర్శించారు. మండలం పరిధిలోని ఈతకోట జాతీయ రహదారి చెంత స్థాపించిన భీమేశ్వర హోటల్ యజమాని రామకృష్ణ, వెలుగొట్ల వెంకట సూర్య సుబ్బారావుల మాతృ మూర్తి వెలుగొట్ల పద్మావతి ఇటీవల మరణించింది. మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు మృతురాలి కుటుంబ సభ్యులును పరామర్శించారు. గ్రామంలో వ్యాపార, రాజకీయ రంగంలో తమకంటూ సుస్థిర స్థానం పదిల పరచుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట...

ఇటీవల వివిధ ఆసుపత్రుల నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి పది మందికి దరఖాస్తు చేసుకున్నారు. వీరికి రూ.7,94,627 ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు మంజూరు అయ్యాయి. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదుగా చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. మండపేట పట్టానికి చెందిన బొడ్డపాటి మంగరాజుకు రూ.24,000, షేక్ ఇస్మాయిల్ కు రూ.40,030, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన కంచర్ల చంద్రశేఖర్ కు రూ.2,65,110, మన్యం చిట్టెమ్మకు రూ.20,675, అర్తమూరు గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కి రూ.30వేలు, అలాగే మరి కొందరికి మంజూరు అయ్యాయి. ఈ సంధర్భంగా వారంతా సిఎం చంద్రబాబుకు, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, గుణ్ణం పనసయ్య, సత్తి శ్రీనివాసరెడ్డి, రాయుడు సురేష్, మేడపాటి రవీంద్రరెడ్డి, తిపర్తి శ్రీరమేష్, రిమ్మలపూడి సత్యనారాయణ, జొన్నపల్లి సూర్యారావు తదితర్లు పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని వ్యాపార కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అవసరమని సిఐ జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపంలో వస్త్ర దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నేరాల కట్టడికి, నేరస్తులను గుర్తించేందుకు, స్వీయ రక్షణకు అవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యజమానులు వారి వ్యాపార కేంద్రాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్ఐ మణికుమార్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు వస్త్ర దుకాణ యజమానులు పాల్గొన్నారు.

సంక్రాంతి విన్నర్‌గా గురజనాపల్లి జట్టు

ప్రజాశక్తి - కరప

స్థానిక జడ్‌పి హైస్కూల్లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా గురజనాపల్లి జట్టు నిలిచింది. మండలంలో పలు గ్రామాలకు చెందిన జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గురజనాపల్లి విన్నర్‌గానూ, జెడ్ భావారం జట్టు రన్నర్‌గా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎం.జగదీష్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా శివ నాగేంద్ర ఎంపికయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

రీసైక్లింగ్‌కు అవసరమైన భూసేకరణ చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణం పరిసర గ్రామాలలోని ఘన, ద్రవ పదార్థాల వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి రీసైక్లింగ్ కు వీలుగా అవసరమైన భూమి సేకరణ కు చర్యలు చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగం గా స్థానిక పట్టణ పరిధి లోని 29వ వార్డు నందు ఈదరపల్లి బైపాస్ రోడ్లో గల డంపింగ్ యార్డును ఆయన స్థానిక ఎంఎల్ఎ, అమ్ముడా చైర్మన్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తా చెదా రాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ వ్యర్థాలను విభజిస్తూ రీసైక్లింగ్ కు చర్యలు చేపట్టాలన్నారు. చెత్తాచెదారాలను తగలబెడితే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని చెత్తాచెదారాలను తగులు పెట్టరాదని పట్టణ పారిశుధ్య అధికారులను ఆదేశించారు. పట్టణానికే కాకుండా చుట్టు పక్కల పరిసర గ్రామాల నుండి వచ్చే వ్యర్థాలను కూడా స్థానికంగా డంపింగ్ చేసి రీసైక్లింగ్ చేసేందుకు అను వైన విధంగా అదనంగా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. కార్య క్రమంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు అల్లాడ స్వామి నాయుడు మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డు పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎంఎల్ఎ ఆనందరావు

డిఆర్‌ఒగా రాజకుమారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

నూతనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మూడవ జిల్లా రెవెన్యూ అధికారిగా బిఎల్ఎన్.రాజకుమారి(డిఆర్ఒ) శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి డిఆర్‌ఒగా వ్యవహరించిన స్థానిక ఆర్‌డిఒ కె.మాధవి నుండి ఆమె ఉద్యోగ బాధ్యతలు స్వీక రించారు. ఎపి రాజధాని ప్రాంత అభి వృద్ధి సంస్థలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేసి బదిలీపై అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చి జిల్లా రెవెన్యూ అధికారిగా బిఎల్ఎన్.రాజకుమారి ఉద్యోగ బాధ్య తలను స్వీక రించారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ను ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలి శారు.

విద్యారంగ అభివృద్ధిపై చర్చించిన అధికారులు

అమలాపురం రూరల్: నూతనంగా నియమితులైన డిఆర్‌ఒ బి. రాజకుమారిని డిఇఒ డాక్టర్ ఎస్‌కె.సలీం బాషా శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒ జిల్లా విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు, విద్యా రంగానికి అవసరమైన సహకారం గురించి డిఆర్‌ఒతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు మొక్క అందజేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. నివారం వేకువ జామున స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. రాత్రి 9 గంటల వరకు యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగడా ఎస్ఐ ఎస్.రాము సిబ్బందితో పతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాలతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ పర్యవేక్షిస్తున్నారు.

బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.4.88 లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానానికి శనివారం వివిధ విభాగాల ద్వారా రూ.4,88,506 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ఇందులో నిత్యాన్నదానట్రస్ట్‌కు రూ.1,05,368, శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.25,137 ఆదాయం సమకూరిందన్నారు. 9,200 మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 5,200 మంది యాత్రికులు అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.

అనారోగ్యంతో విఆర్‌ఎ మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలో అయినాపురం గ్రామ విఆర్‌ఎగా పనిచేస్తున్న మోకాటి సుదర్శనం(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతి చెందిన సుదర్శనంకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. విఆర్‌ఎ మృతికి తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ సిబ్బంది, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

CHANGE OF NAME

I, KOTHARI ASHA KUMARI JAIN, W/o. Vikram Kumar Jain Kothari, D.No. 30-06-18, 2nd Floor, Besta Veedhi, Opp. Ramula vari Temple, Rajamahendravaram Urban E.G. Distrct, A.P., My name is changed name from **KOTHARI ASHA JAIN** (Old Name) to **KOTHARI ASHA KUMARI JAIN** (New Name). Hence forth being called **KOTHARI ASHA KUMARI JAIN,** W/o. Vikram Kumar Jain Kothari, for all purpose.

పాస్‌పోర్ట్ పోయినది

తూర్పు గోదావరి జిల్లా, చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామం, డి.నెం.2-46/1-1 రు కాపురస్తురాలు **కొడమంచిలి విజయ, భర్త: నరేంద్ర, వయస్సు: 30, (ఆధార్ నెం.8765 1800 9896)** అను నేను ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, కొడమంచిలి విజయ అనే నేను తేది.28.12.2024 ఊనగట్ల గ్రామంలో జిరాక్స్ షాపునకు జిరాక్స్ కోసం వెళ్ళగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ **No. S3921646** రు గల పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో తెలియజేయగలరని కోరుచున్నాను. సెల్ నెం.: **95054 29147**

NOTICE

In the Court of the Vth Additional Judicial 1st Class Magistrate, Kakinada

E.P. No. 70/2024

O.S. No. 892/2020

Between:

Nulukurthi Veera Raghava Rao, S/o. late Krishna Murthy, D.No. 3-218, Indrapalem, Kakinada.

..DHr/ Plaintiff

AND

Karri Eswara Rao, S/o. Bhirava Swamy, D.No. 24-8-31, Venkateswa Colony, Old Bus Stand, Kakinada

...JDr/ Defendant

Where as the DHr/ Plaintiff filed the above suit and E.P. the DHr/ Plaintiff against and another for recovery of the loan and other reliefs. The above E.P. is posted **to 28-1-2025** for your appearance with your defence, if any **at 10.30 AM** on the above said date before the Hon'ble Court failing which the suit / E.P will be heard and determined exparte.

P.V.V.SATYANARAYANA MURTHY
Advocate, D.No. 2-36
Madhura Nagar, Kakinada
Cell: 94906 45636

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,రాజమహేంద్రవరం

I.P.No.47/2024

Between:-

1. Madireddy Narasimha Murty, S/o Venkateswara rao, D/No: 61-7-4, Hindu, Age39 Yrs., Sarangadharametta, P&T Colony, Rajamahendravaram, E. G. District.
2. Madireddy Satyavathi W/o Narasimha Murty, D/No: 61-7-4, Hindu, Age 35 Yrs., Sarangadharametta, P&T Colony, Rajamahendravaram, E. G. District.

...Petitioners

And

1. B. Chandra, W/o B. Satyanarayana, Hindu, Age 55 Yrs., D/No: 61-7-04/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram.
2. Adapa Sathish, C/o B. Satyanarayana, Hindu, Age 23 Yrs., D/No: 61-07-04/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram
3. Seka Manga, W/o Nageswara rao, Hindu, Age 40 Yrs., D/No: 61-7-04/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
4. P. Nirmala, W/o Sankara rao, Hindu, Age 47 Yrs., D/No: 61-07-11/2, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
5. Chekkapalli Seetharatnam, Hindu, Age 39 Yrs.,D/No: 61-7-05. Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
6. Rajulapudi Devi, W/o Prabhakar, c/o Md. Fathima Sulthana Begum, Hindu, Age 38 Yrs., D/No: 61-7-20/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
7. Kanchi Tejaswini, Husband name not known, Hindu, Age 29 Yrs.,D/No: 61-07-12, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
8. Sangam Devi, W/o Janardhana rao, Hindu, Age 39 Yrs., D/No: 61-7-12, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
9. Maipudi Venkatesh, S/o Suribabu, Hindu, Age 37 Yrs., D/No: 61-06-09/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
10. Maipudi Ravanamma, W/o Suribabu, Hindu, Age 56 Yrs., D/No:61-06-09/1, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
11. Koppisetti Jaya, w/o V.V.V.Satyanarayana, Hindu, Age 51 Yrs., D/No: 61-06-10, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
12. Pampana Satya Durga, D/o V.V.V.Satyanarayana, Hindu, Age 27 Yrs., D/No: 61-06- 10, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram.
13. Gamidi Surya Kala, W/o Sai, Hindu, Age 29 Yrs., D/No: 61-07-23, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
14. Gandu Vasu, S/o Venkata rao, Hindu, Age 41 Yrs., D/No: 81-6-9, Sarangadharametta, Rajamahendravaram,
15. Mangala Srinu, father's not known, Hindu, Age 42 Yrs., Sarangadharametta, P&T Colony, Rajamahendravaram.
16. P. Chittemma, W/o Venkataswamy, Hindu, Age 56 Yrs., D/No: 61-06-08, Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
17. A. Sai, W/o Venkateswara rao, Hindu, Age 25 Yrs., D/No: 17-15-7/7, Seethamma peta, Krishna Nagar, Rajamahendravaram,
18. S. Mary, Husband name not known, Hindu, Age 35 Yrs., Sarangadharametta, P&T Colony, Rajamahendravaram,
19. A. KanakaDurga, Husband name not known, Hindu, Age 56 Yrs., Mallikarjuna Nagar, Rajamahendravaram,

...Respondents

పై గ్రంథములో పిటీషనర్లు/డెటర్లు తమకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంట్లుగా/దివాళాదారులుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది.23-01-2025** తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను అని కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

K.N.భూలోకేశ్వరరావు
K.H.వినోద్,A.మందాకిని
అడ్వకేట్స్, రాజమండ్రి

రాజమండ్రి
17-01-2025

పురపాలక సంఘ కార్యాలయం, అమలాపురం

ఆర్.ఓ.సి. నెం. 146/2021-ఎ1 **తేది.18-01-2025**

బహిరంగ వేలం నోటీసు

అమలాపురం పురపాలక సంఘం 24వ వార్డు నందలి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెల్పిన జనరల్ కేటగిరికి సంబంధించిన షాపులను మూడు సంవత్సరముల కాల పరిమితికి లీజుకిచ్చుటకు గాను ది. 21-01-2025వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమిషనరు వారిచే గాని, లేక వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలమును ఆమోదించుటకు గాని లేక ఎట్టి కారణములు చూపకయే నిరాకరించుటకు గాని కౌన్సిలు / కమిషనర్ వారికి అధికారము కలదు.

క్రమ సంఖ్య	షాపు వివరములు	సర్కారు వారి పాట (రూ.)	సాల్వెన్సీ / బ్యాంకు గ్యారంటీ (రూ.)	ధరావతు (రూ.)
1.	గ్రౌండ్ ఫ్లోర్ షాపు నెం. 48	రూ. 14,215/-	రూ. 3,00,000/-	రూ. 60,000/-
2.	మొదటి అంతస్తు నందలి బ్లాక్ ఎ-02	రూ. 9,507/-	రూ. 3,00,000/-	రూ. 45,000/-
3.	మొదటి అంతస్తు నందలి బ్లాక్ ఎ-2	రూ. 23,555/-	రూ. 3,00,000/-	రూ. 75,000/-
4.	పెటి షాపు (చిన్న షాపు) షాపు నెం. 4	రూ. 4,933/-	రూ. 1,00,000/-	రూ. 18,000/-

సదరు బహిరంగ వేలంలో పాల్గొను అభ్యర్థులు సాల్వెన్సీ మరియు ధరావత్తు ముందుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో రెవెన్యూ విభాగం నందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- **కె.వి.ఆర్.ఆర్.రాజు**
కమిషనరు, అమలాపురం పురపాలక సంఘం